# సిగరెట్టు సిగరెట్టు

| | | | |
|---|---|---|---|
| సాకి | : | ఒట్టు నీమీదొట్టు తాగొద్దు ఈ సిగరెట్టు | |
| వ్యక్తి(1) | : | అన్నో అన్నా తాగొద్దు ఈ సిగరెట్టు | |
| | | | |
| సాకి | : | ఏం తమ్ముడూ ! అలాగంటావు | |
| వ్యక్తి(2) | : | సిగరెట్ తాగితే భలే మజాగా ఉంటది | |
| | | తెలుసా ! | |
| పల్లవి | : | సిగరెట్టు సిగరెట్టు సిగరెట్టూ | |
| | | అంటుకుంటే వదలిపెట్టదు నీమీదొట్టు | ॥సిగరెట్టు॥ |
| చరణం | : | అందంగా తెల్లగా పాలబెండులా ఉండును | |
| | | హెయ్ హెయ్ ... ॥అందంగా॥ | |
| | | ఒక వైపు అంటిస్తే ..... హెూయ్ ॥2॥ | |
| | | రెండో వైపుకెగబాకును ॥ఒక వైపు॥ | |
| | | ముందు నుసి పొగాకు | |
| | | వెనుక మసి నీ బతుకు ॥ముందు॥ | ॥సిగరెట్టు॥ |
| చరణం | : | అందంగా రింగులుగా పొగను వదులుతుంటారు | |
| | | హెయ్ హెయ్ ... ॥అందంగా॥ | |
| | | నోటితోటి పీల్చొదిలితే ..... హెూయ్ ॥2॥ | |
| | | గుప్పు గుప్పున పొగ వచ్చును ॥నోటి తోటి॥ | |
| | | ఊపిరితిత్తుల పిండును | |
| | | నీ ఫోటోకు బొట్టెట్టును ॥ఊపిరి॥ | ॥సిగరెట్టు॥ |
| చరణం | : | పొగ తాగని వాడు దున్నపోతు అవుతాడని | |
| | | హెయ్ హెయ్ ... ॥పొగ తాగని॥ | |
| | | ఎవడో అన్నాడనీ ..... హెూయ్ ॥2॥ | |
| | | పనిగట్టుకు తాగితే ॥ఎవడో॥ | |
| | | దున్నపోతు అవకుండా ఉంటవేమో తెల్దు గానీ | |
| | | దున్నపోతు నెక్కి నోడి కంట నీవు పడతావు | |
| | | దుమ్ము దుమ్ముగా నీవు దుమ్ము కొట్టుకు పోతావు॥2॥ | ॥సిగరెట్టు॥ |

రచన
వి.నాగమూర్తి


NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com



IGNITE PHYSICS THINK BETTER
ignitephysics.weebly.com